# కవి పరిచయం



జననం : 8-9-1947. తొలిసారిగా పత్రికలో రచన అచ్చు అయినది 1965లో. అప్పటిలో కలం పేరు '**అశోక**'.

'**చంద్రం**' అనే కలం పేరుతో మొదటిసారి ప్రసిద్ధ సాహిత్య మాసపత్రిక 'భారతి' (అక్టోబర్-1970)లో ఓ కథ రాయటం జరిగింది. అప్పటినుంచి అదే కలం పేరుగా స్థిరపడిపోయింది. ఇటీవల 'హరాచంద్రం', 'హెచ్.ఆర్.చంద్రం' అనేవి కూడా కలం పేర్లుగా వాడుకోవటం జరుగుతోంది. ప్రముఖ పత్రికలలో కథలు, నవలికలు, కవితలు, గేయాలు, పద్యాలు, వ్యాసాలు, శతకాలు - అనేకం వచ్చినయ్. బాలసాహిత్యంలోనూ కృషిచేశారు. ఒక జానపద గేయకావ్యం కూడా రచించి ప్రచురించారు. దాదాపు అరవై (60) పత్రికలలో వీరి రచనలు ప్రచురింపబడ్డాయి.

తెలుగు, సంస్కృతం, హిందీ, ఆంగ్ల భాషా సాహిత్యాలతో పరిచయం వుంది. రచనా వ్యాసంగం ప్రధానంగా తెలుగులోనే సాగినా, హిందీ- ఇంగ్లీషులలో కూడా కొన్ని రచనలు చేశారు. సంస్కృత గ్రంథాల ఆధారంగా కొన్ని తెలుగు రచనలు వెలువరించారు. ప్రయోగాత్మకంగా సూక్తి శతక రచన చేపట్టి, ప్రపంచ ప్రసిద్ధి చెందిన మతగ్రంథాల నుండి, ప్రవక్తల ప్రవచనాల నుండి సూక్తులు గ్రహించి, సులభ శైలిలో పలు శతకాలు రచించారు. ఆ పరంపరలో వచ్చినవే భారత-క్రైస్తవ-బౌద్ధ- ముహమ్మదీయ- గీతా-ఉపనిషత్ సూక్తి శతకాలు - పెద్దల ప్రశంసలకు పాత్రమైనవి. సామాన్య పాఠకులకు సైతం బోధపడేలా సూటిగా, స్పష్టంగా, అత్యంత సులభశైలిలో పద్యం రచించటం వీరి ప్రత్యేకత.

అయిదు దశాబ్దాలకు పైగా రచనా వ్యాసంగం కొనసాగిస్తోన్న చంద్రంగారు శతాధిక గ్రంథకర్త. వివిధ ప్రక్రియల్లో ఇప్పటివరకు నూటికి పైనే గ్రంథాలు రచించారు. అందులో యాభై మూడు (53) పుస్తకాలు అచ్చు అయ్యాయి. వీరి రచనలలో శతకాలదే సింహభాగం. అముద్రితాలలో మిత్ర పంచశతి, గీతాంజలి, శుక్ర-చాణక్య నీతి శతకాలవంటి విశిష్ట రచనలున్నాయి. ప్రక్రియ ఏదైనా, ప్రతి రచన పాఠకుల్ని ఆకట్టుకొని, ఆలోచింపజెయ్యాలని, మంచికి మార్గదర్శకం కావాలని వీరి అభిప్రాయం.

చంద్రంగారి ముద్రిత శతక రచనలపై '**హెచ్.ఆర్.చంద్రం శతక సాహిత్యం - ఒక పరిశీలన**' అనే పేరుతో శ్రీమతి కొలిపాక అరుణ (లెక్చరర్-ఏలూరు), డాక్టర్ కొడాలి సోమసుందరరావు (విశ్రాంత తెలుగు శాఖాధిపతి, ఎ.ఎన్.ఆర్. కాలేజ్, గుడివాడ) గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి. పట్టా పొందారు.

దీర్ఘకాలం టెలికమ్యూనికేషన్సులో పనిచేసి 2006లో ఉద్యోగవిరమణ చేసిన చంద్రంగారు ప్రస్తుతం కృష్ణాజిల్లా, గుడివాడలో ప్రశాంత జీవనం గడుపుతూ, రచనావ్యాసంగం కొనసాగిస్తున్నారు.

**చంద్రంగారి పూర్తిపేరు - హనుమంతు రామచంద్రం**

## చంద్రం గారి ముద్రిత రచనలు

1. **చిరంజీవి బాలగేయాలు**
2. **చిన్నారి బాలగీతాలు**
3. **మహానుభావులు** (బాల గేయాలు - స్వాతి వారపత్రిక నుండి పునర్ముద్రితం)
4. **శృంగార నాయికలు** (ప్రయోగాత్మక సాంఘిక కథలు - ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నుండి పునర్ముద్రితం)
5. **నారదుడు చెప్పిన నాంచారమ్మ కథలు** (ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నుండి పునర్ముద్రితం)
6. **కవితా చిత్రాలు** (ముక్తక పద్య రచన)
7. **మా ఊరి ముచ్చటలు** (ముక్తక పద్య రచన)
8. **అభినవగీత** (అధిక్షేప పద్యకావ్యం)
9. **స్వర్ణభారతి** (పద్యకావ్యం)
10. **సుక్కమ్మ-సెంద్రయ్య పాటలు** (జానపద గేయ కావ్యం)
11. **భజ గోవిందం** (తెలుగుసేత - ఆటవెలదులు)
12. **సాహితీమూర్తులు** (మాత్రాచ్ఛందస్సు)
13. **శ్రీనివాస శతకం** (వ్యంగ్య గేయ శతకం)
14. **మిత్ర శతకం** (కందాలు)
15. **భారత సూక్తి శతకం**
16. **క్రైస్తవ సూక్తి శతకం**
17. **ముహమ్మదీయ సూక్తి శతకం**
18. **బౌద్ధ సూక్తి శతకం**
19. **ఉపనిషత్ సూక్తి శతకం**
20. **గీతా సూక్తి శతకం**
21. **ఉద్యోగ శతకం**

(15–21: ఆటవెలదులు)

22. **శ్రీ వివేకానందస్వామి శతకం** (కందాలు)
23. **వివేకానందం** (శ్రీ వివేకానందస్వామి సూక్తులకు గేయరూపానువాదం)
24. **శ్రీ వివేకానంద వాణి** (శ్రీ వివేకానంద స్వామి సూక్తులకు గేయరూపానువాదం)
25. **కూనలమ్మ సప్తశతి** (మాత్రాచ్ఛందస్సు)
26. **అంబేద్కరీయం** (మాత్రాచ్ఛందస్సు)

27. అమ్మ - నాన్న ప్రత్యక్ష దైవాలు (పద్యకావ్యం - కందాలు)
28. తెలుగు వెలుగు (ద్విశతి - ఆటవెలదులు)
29. తెలుగు లెస్స (పద్య కవితలు)
30. గుడివాడ శతకం (కందాలు)
31. ఇంగ్లీషు శతకం (వ్యాజస్తుతి - ఆటవెలదులు)
32. షేక్‌స్పియర్ సూక్తిశతకం (ఆటవెలదులు)
33. చెట్టు శతకం (ఆటవెలదులు)
34. రాజకీయ సూక్తి ముక్తావళి (అధిక్షేప ద్విశతి - మాత్రాచ్ఛందస్సు)
35. కుర్చీ శతకం (కందాలు)
36. టీవీ శతకం (కందాలు)
37. సైకిలు శతకం (కందాలు)
38. రాజకీయ మిత్ర శతకం (కందాలు)
39. రామచంద్ర శతకం (ఆటవెలదులు)
40. లోకరీతి శతకం (తేటగీతులు)
41. హితోక్తులు (బాలగేయ శతకం)
42. రంగస్థలి (పద్య కవితా సంపుటి)
43. రామచంద్ర త్రిశతి (పద్యసంపుటి)
44. సినిమా శతకం (కందాలు)
45. మహాత్ముడు (పద్య కవితా సంపుటి)
46. నేలతల్లి శతకం (ఆటవెలదులు)
47. మహాత్మ శతకం (ఆటవెలదులు)
48. బ్రహ్మానంద శతకం (కందాలు)
49. అన్నదాత శతకం (ఆటవెలదులు)
50. ఘంటసాల శతకం (ఆటవెలదులు)
51. వైద్య శతకం (ఆటవెలదులు)
52. విదురనీతి శతకం (ఆటవెలదులు)
53. రక్షకభట(పోలీసు)శతకం (ఆటవెలదులు)

**విజయ ప్రచురణలు**
**8/181, శ్రీరామపురం, గుడివాడ - 521 301.**

## వివిధ పత్రికలలో ప్రచురింపబడిన చంద్రం గారి శతకసాహిత్యం

1. స్త్రీ శతకం (ఆటవెలదులు)
2. అమ్మ శతకం (ఆటవెలదులు)
3. గురుదేవోభవ శతకం (తేటగీతులు)
4. నీటి శతకం (ఆటవెలదులు)
5. నటసమ్రాట్టు శతకం (కందాలు)
6. నటరత్న శతకం (కందాలు)
7. బాలూ శతకం (కందాలు)
8. కరోనా శతకం (ఆటవెలదులు)
9. గడ్డిపరక శతకం (ఆటవెలదులు)
10. గాంధీసూక్తి శతకం (మాత్రాచ్ఛందస్సు)
11. దిక్కుమాలిన శతకం (ఆటవెలదులు)
12. శ్రీ కందుకూరి వీరేశలింగ శతకం (ఆటవెలదులు)
13. కాకి శతకం (ఆటవెలదులు)
14. హాస్య శతకం (ఆటవెలదులు)
15. ఓటు శతకం (ఆటవెలదులు)
16. సీనియర్ సిటిజన్ (వృద్ధజన) శతకం (ఆటవెలదులు)
17. లంచగొండి శతకం (ఆటవెలదులు)
18. పుస్తక శతకం (ఆటవెలదులు)
19. కార్ల్ మార్క్స్ శతకం (ఆటవెలదులు)
20. అస్తి-నాస్తి శతకం (ఆటవెలదులు)
21. ఖలనాయక శతకం (ఆటవెలదులు)
22. నానీల శతకం
23. నానోల శతకం

24 కాఫీ శతకం (కందాలు)

25 ఉల్లిపాయ శతకం (ఆటవెలదులు)

**(ఈ శతకాలు పుస్తకాలుగా రావలసి ఉంది)**